నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
14 ఫిబ్రవరి 2024
పేజీలు 8

**ఉగ్రం**

దేశీయ రైఫిల్ 'ఉగ్రం'ను డీఆర్‌డీవో జనవరి 8న ఆవిష్కరించింది. డీఆర్‌డీవో ఆధ్వర్యంలోని ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఏఆర్‌డీఈ) హైదరాబాద్‌కు చెందిన ద్వీపా ఆర్మర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో కలిసి 100 రోజుల కంటే తక్కువ వ్యవధిలోనే ఈ రైఫిల్‌ను అభివృద్ధి చేసింది.

# కరపత్రాలు ఏ కోవకు చెందిన బోధనాభ్యసన సామగ్రి?

## డీఎస్సీ స్పెషల్

## తెలుగు మెథడ్

1. మానవులు తమ అభిప్రాయాలను ఎదుటి వారికి తెలుపుతూ పరస్పరం సహకరించు కోవడానికి తోడ్పడే మౌఖిక ధ్వనుల స్వతంత్ర వ్యవస్థను ఎలా పిలుస్తారు?
1) సాహిత్యం 2) భాష
3) పదం 4) అర్థం

2. కింది వాటిలో ధ్వన్యుత్పత్తికి కరణంగా పిలిచేది?
1) పై పెదవి 2) తాలువు
3) దంతమూలం 4) కింది పెదవి

3. పడవలను నడిపేటప్పుడు నావికులు చేసే ప్రత్యేక ధ్వనులను బట్టి ఏర్పడిన భాషోత్పత్తి వాదం?
1) డింగ్ డాంగ్ వాదం
2) భౌ భౌ వాదం
3) యో హీ హో వాదం
4) పూ పూ వాదం

4. తెలుగు భాషలోని చ, ఛ, జ, ఝ, ఞ అనే అక్షరాలు?
1) తాలవ్యాలు 2) దంత్యాలు
3) మూర్ధన్యాసాలు 4) కంఠ్యాలు

5. యాదృచ్ఛికమైన నిర్మాణ సౌష్ఠవంతో మానవ సమాజంతో భావ వినిమయానికి, పరస్పర సహకారానికి, సంస్కృతి పరివ్యాప్తికి ఉపకరించే వాగ్రూప ధ్వని సంకేత సముదాయం భాష అని పేర్కొన్న భాషావేత్త?
1) సైమన్ పాటర్ 2) హాకెట్
3) హ్యూగ్స్ 4) స్టర్ట్‌వర్ట్

6. ఇందిరాగాంధీ డోరతి నార్మన్ లేఖలు వంటి రచనలు భాషా ప్రయోజనాల్లో ఏ కోవకు చెందుతాయి?
1) సాంకేతిక- గ్రహణ- వాగ్రూప- ప్రకాశం
2) ఉద్దీపన- అభివ్యక్తి- లిఖితరూప- ఆత్మగతం
3) సాంకేతిక- అభివ్యక్తి- లిఖితరూప- ప్రకాశం
4) ఉద్దీపన- గ్రహణ- వాగ్రూప- ఆత్మగతం

7. ఆంధ్రప్రదేశ్‌లోని భాషా మండలాల్లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, గుంటూరు, కృష్ణా జిల్లాలు ఏ మండలం లోకి వస్తాయి?
1) పూర్వ మండలం
2) దక్షిణ మండలం
3) మధ్య మండలం
4) ఉత్తర మండలం

8. ఇంటర్మీడియట్ తరగతుల్లో తెలుగు బోధనా భాషగా ఏ సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1970 2) 1971
3) 1968 4) 1969

9. గ్విన్ సంఘం సిఫారసుల మేరకు 1968లో స్థాపించిన పాఠ్య గ్రంథాలు, పఠనీయ గ్రంథాలు రాయించి ప్రచురిస్తూ తెలుగు భాషాభివృద్ధికి ఎంతగానో తోడ్పడిన సంస్థ?
1) తెలుగు విశ్వవిద్యాలయం
2) ఆంధ్ర సారస్వత పరిషత్తు
3) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ
4) తెలుగు అకాడమీ

10. సామాన్య వాక్యాలను ప్రశ్నార్థకాలుగా, ఆశ్చర్యార్థకాలుగా మార్చే విధానాన్ని గ్రహించడం అనేది తెలుగులో ప్రాథమిక దశలోని ఏ కనీస అభ్యసన సామర్థ్యాలకు చెందింది?
1) భాషోపయోగం
2) స్వయం అధ్యయనం



3) ప్రాయోగిక వ్యాకరణం
4) శబ్దజాలంపై అధికారం

11. అభినయ గీతాలు నేర్పుతున్నప్పుడు వాడే సంగీత వాయిద్యాలు ఏ రకపు బోధనోపకరణాలు?
1) శ్రవ్య 2) దృశ్య
3) దృశ్య-శ్రవ్య 4) స్పర్శ

12. కరపత్రాలు ఏ కోవకు చెందిన బోధనాభ్యసన సామగ్రి?
1) శ్రవణ 2) దృశ్య-శ్రవణ
3) దృశ్యం
4) ప్రత్యేక అవసరాల పిల్లల సామగ్రి

13. నమూనాలు, మాతృకలు వంటి బోధనోపకరణాలు ఏ రకం?
1) ద్విపార్శ్వ 2) బహుపార్శ్వ
3) ఏకపార్శ్వ 4) త్రిపార్శ్వ

14. పాచికలు లేదా చిన్న చిన్న కార్డులతో, పదాలతో, వాక్యాలతో ఆడించే ఆట?
1) డామినో 2) బింగో
3) కథాపూరణం 4) అంత్యాక్షరీ

15. భాషా క్రీడల్లో తల-లత, కలప-పలక మాదిరి గాను కిటికి, మిసిమి వంటి రూపాలకు మరికొన్ని ఉదాహరణలు చెప్పమని విద్యార్థులను అడగటం ఏ రకం?
1) వాక్యక్రీడలు 2) డామినో ఆట
3) బింగో ఆట 4) పద క్రీడలు

16. భాషాభ్యసనంలో శిశువుల శారీరక, మానసిక స్థితిగతులకు అనుగుణంగా చివరగా నేర్వదగిన భాషా నైపుణ్యం?
1) పఠనం 2) భాషణం
3) లేఖనం 4) శ్రవణం

17. ఎడ్గార్ డేల్ అనుభవ శంఖు పీఠభాగంలో పేర్కొన్నవి?
1) శాబ్దిక సంకేతాలు
2) క్షేత్ర పర్యటనలు
3) ప్రత్యక్ష ప్రయోజనాత్మక అనుభవాలు
4) నాటకీకరణ అనుభవాలు

18. రాజులు ధరించిన దుస్తులు, ఆయుధాలు, తాళపత్రాలు, శాసనాలు మొదలైనవి ఏ రకం బోధనోపకరణాలు?
1) నమూనాలు 2) మాతృకలు
3) చిత్రాలు 4) ఫొటోగ్రాఫులు

19. కేవలం శిశుగీతాల కంటే మిన్నగా అర్థ ప్రధానాలు, భావానుగుణ్యాలు కావడంతో అభినయ గేయాలకు ఏది తోడవుతుంది?
1) మూకాభినయం
2) వాచికాభినయం
3) ఆంగికాభియనం
4) నేత్రాభినయం

20. నన్నయకు గల బిరుదు కవి బ్రహ్మ. ఇది ఏ విధమైన వాగ్దోషం?
1) ఉచ్చారణ దోషం
2) పఠన దోషం
3) శ్రవణ దోషం 4) భావ దోషం

21. వాచిక చర్య ఏ నైపుణ్యాభివృద్ధి చర్య?
1) భాషణం 2) శ్రవణం
3) లేఖనం 4) పఠనం

22. విద్యార్థులు భావగ్రహణ శక్తిలో అభివృద్ధిని పొంది పాఠ్య విషయాల అంతరార్థాన్ని గ్రహించి, భాషా సాహిత్యాలపై సముచిత అధికారాన్ని సంపాదించడానికి ఎక్కువ సమయం జరపాల్సిన పఠన రకం?
1) విస్తార-మౌన పఠనం
2) క్షుణ్ణ-ప్రకాశ పఠనం
3) క్షుణ్ణ-మౌన పఠనం
4) విస్తార-ప్రకాశ పఠనం

23. శ్రవణ గోచరాలైన భాషాధ్వనులను, అక్షిగోచరాలుగా లిపి రూపంలో వ్యక్తీకరించే భాషా నైపుణ్యం?
1) భాషణం 2) లేఖనం
3) శిల్పం 4) నృత్యం

24. ఉపాధ్యాయుడు మొదటి పంక్తిలో రాసిన రాతను ఆదర్శంగా తీసుకొని, తక్కిన పంక్తులతో విద్యార్థి దాన్ని చూసి రాయడాన్ని ఎలా పిలుస్తారు?
1) ఉక్త లేఖనం 2) స్వీయ లేఖనం
3) మనోలేఖనం 4) మేలుబంతి రచన

25. బాలోద్యానం- అనే భావనతో నడిచే పాఠశాల ఏ ఆధునిక బోధనా పద్ధతికి చెందుతుంది?
1) మాంటిస్సోరి 2) డాల్టన్
3) కృత్యాధార 4) కిండర్ గార్డెన్

26. SUPW (Socially Useful Productive Work)ను పాఠశాలల్లో ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించిన కమిటీ?
1) కొఠారీ కమిటీ
2) జాకీర్ హుస్సేన్ కమిటీ
3) రాధాకృష్ణన్ కమిటీ
4) ఈశ్వరీబాయి పటేల్ కమిటీ

27. ఉపాధ్యాయుడు అన్ని పాఠ్యాంశాలపై నియోజనాలు సిద్ధం చేసి విద్యార్థుల వైయక్తిక ప్రతిభ ఆధారంగా వాటిని అందజేసి వారితో సాధింపజేసే బోధనా పద్ధతి?
1) డాల్టన్ పద్ధతి
2) చర్చా పద్ధతి
3) పర్యవేక్షణాత్మక పద్ధతి
4) కార్యక్రమయుత పద్ధతి

28. పద్యాన్ని ఏకాంశంగా భావించి, బోధించే బోధనా పద్ధతి?
1) ఖండాన్వయ పద్ధతి
2) సారాంశ పద్ధతి
3) పూర్ణ పద్ధతి 4) పఠన పద్ధతి

29. బాలవ్యాకరణం ఏ రకానికి చెందినది?
1) చరిత్రాత్మకం 2) తులనాత్మకం
3) ప్రాయోగికం 4) వర్ణనాత్మకం

30. ప్రాథమిక దశలో విద్యార్థులకు ఉపాధ్యాయుడు ఒక 'మాదిరి లేఖ'ను నల్లబల్లపై రాసి, దాన్ని మాదిరిగా తీసుకొని లేఖలు రాయడం నేర్పే బోధనా పద్ధతి?
1) ప్రశ్నోత్తర పద్ధతి
2) అనుకరణ పద్ధతి
3) చర్చా పద్ధతి
4) ప్రకల్పనా పద్ధతి

31. కెంపు చెంపు చెంబుగా మారింది. పూర్వం ఎరుపు వర్ణంలోని రాగి లోహంతో చేసిన పాత్ర విశేషాన్ని చెంబు అంటే తర్వాతి కాలం ఇత్తడి చెంబు, వెండి చెంబు, ఇంకా అలోహమైన ప్లాస్టిక్ చెంబు అనే ప్రయోగాలు, అర్థవిపరిణామంలో ఏ కోవకు చెందుతాయి?
1) అర్థ సంకోచం 2) అర్థ భేదం
3) అర్థ గౌరవం 4) అర్థ వ్యాకోచం

32. కింది వాటిలో పాఠశాల స్థాయికి వ్యాస లక్షణం కానిది?
1) పేరాలుగా విభజించి ఉండటం
2) ఏదేని ఒక అంశానికి పరిమితమై ఉండటం
3) స్వల్పకాలంలో చదివేటట్లుగా ఉండటం
4) అతిదీర్ఘమైన, క్లిష్టమైన భూయిష్ఠమై ఉండటం

33. పఠన వాచకం, గౌణ వాచకం దేనికి పేర్లు?
1) ప్రధాన వాచకం 2) ఉప వాచకం
3) విద్యార్థి దర్శిని
4) ఉపాధ్యాయ కరదీపిక

34. భాషా ప్రయోగశాలలోని మూడు గదుల్లో ఒకటి కానిది?
1) శ్రవణ గది 2) సలహాదారు గది
3) నియంత్రణ గది 4) లేఖన గది

35. ప్రపంచంలోని ప్రతి శిశువుకు ఉండే భాషా వ్యవస్థకు 'విశ్వవ్యాకరణం' లేదా 'యూనివర్సల్ గ్రామర్ (యూజీ)' అని పేరు పెట్టిన భాషా శాస్త్రవేత్త?
1) జాన్ పీ హ్యూగ్స్ 2) హాకెట్
3) సఫైర్ 4) నోమ్‌చామ్‌స్కీ

36. పిల్లలు భాషను నేర్చుకోవడంలో ఇది ఒక ప్రతిచర్య/ ప్రతిస్పందన కాదు?
1) పిల్లలు సామగ్రితో ప్రతిస్పందించడం
2) ఉపాధ్యాయుడొక్కడే సామగ్రిని వినియోగించుకోవడం
3) పిల్లలు-పిల్లలతో పరస్పర ప్రతిచర్యలు పొందడం
4) పిల్లలు-ఉపాధ్యాయుల ప్రతిచర్యలు

37. 'శిశువు తన సౌందర్యదృష్టిని, ఆనందానుభూతిని వ్యక్తం చేయడానికి ఉపయోగపడే సహజ మాధ్యమం మాతృభాష' అని వర్ణించినవారు?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) మహాత్మాగాంధీ
3) అరబిందోఘోష్ 4) కేఎం మున్షీ

38. 'మనసులోని భావ పరంపరను ఏ పదాలు, ఏ వాక్యాలు ఎదుటి వారికి అందిస్తాయో ఆ పదాలు, వాక్యాలే భాష' అని నిర్వచించినవారు?
1) ఎస్‌కే కృష్ణస్వామి
2) సఫైర్ 3) ఇజ్జర్
4) రామచంద్రవర్మ

39. 'ధ' అనే ధ్వని ఏ రకమైన హల్లు?
1) అల్పప్రాణం, నాదాత్మకం, దంత్యం
2) మహాప్రాణం, శ్వాసాత్మకం, అనునాసికం
3) మహాప్రాణం, నాదాత్మకం, దంత్యం
4) అల్పప్రాణం, శ్వాసాత్మకం, దంత్యం

40. ఒక గుక్కలో ఒకసారి అర్థవంతంగా ఉచ్చరించగల పద సముదాయాన్ని ఎలా పిలుస్తారు?
1) వాఙ్మతి 2) నయనమితి
3) వాఙ్మయనమితి
4) చూపుమేర

41. మిస్ హెలెన్ పార్క్ హర్స్ట్ రూపకల్పన చేసిన విద్యా విధానం?
1) కిండర్ గార్డెన్
2) ప్రాజెక్ట్ పద్ధతి
3) డాల్టన్ పద్ధతి
4) కృత్యాధార పద్ధతి

42. వృత్తిపూర్వ, వృత్త్యంతర ఉపాధ్యాయ బోధనా నైపుణ్య సాధన కోసం, తరగతి గది పరిమాణం, బోధనాకాలాన్ని పరిమితం చేసి బోధించే ప్రక్రియను ఎలా పిలుస్తారు?
1) కార్యక్రమయుత బోధన
2) బృంద బోధన
3) సూక్ష్మ బోధన
4) కృత్యాధార బోధన

43. కవికి గీటురాయి గద్యం అయితే గద్యానికి గీటురాయి వ్యాసం అని వ్యాస విశిష్టతను పొగిడినవారు?
1) ఆచార్య రామచంద్ర శుక్లా
2) కందుకూరి వీరేశలింగం
3) పరవస్తు వెంకటరంగాచార్యులు
4) సామినేని ముద్దు నరసింహం

44. తాలువు వాగుత్పత్తిలో ఏ రకమైనది?
1) కరణం 2) ప్రయత్నం
3) స్థానం 4) మార్గం

45. భాషా సాహిత్య జ్ఞానం మెండుగా ఉన్న వారికి పురాణాలు, ఇతిహాసాల్లోని పద్యాలను రాగ, భావ యుక్తంగా బోధించే బోధనా పద్ధతి?
1) నాటకీకరణ పద్ధతి
2) ఖండ పద్ధతి
3) పఠన పద్ధతి 4) పూర్వ పద్ధతి

46. ఇతర దేశాల్లోని బాలబాలికలు అభ్యసించినట్లు మనదేశంలోని పిల్లలు కూడా నాలుగైదు భాషలు నేర్చుకోవాలి అని సూచించినవారు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) సర్వేపల్లి రాధాకృష్ణన్
3) జాకీర్ హుస్సేన్
4) మౌలానా ఆజాద్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-4, | 3-3, | 4-1, |
| 5-4, | 6-2, | 7-3, | 8-4, |
| 9-4, | 10-3, | 11-1, | 12-3, |
| 13-4, | 14-1, | 15-4, | 16-3, |
| 17-3, | 18-2, | 19-3, | 20-4, |
| 21-1, | 22-3, | 23-2, | 24-4, |
| 25-4, | 26-4, | 27-1, | 28-3, |
| 29-4, | 30-2, | 31-4, | 32-4, |
| 33-2, | 34-4, | 35-4, | 36-2, |
| 37-2, | 38-4, | 39-3, | 40-1, |
| 41-3, | 42-3, | 43-1, | 44-1, |
| 45-3, | 46-1, | | |

**వేణుగోపాల్**
తెలుగు ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్

